




www.prajapakshami.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 20 | అక్టోబర్ | 2025 పేజీలు : 8


## సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక దీపావళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారతీయ సంస్కృతికి అద్దం పట్టే పండుగలలో దీపావళి ఒకటి. దీపావళి పండుగను జాతి, కుల, మతాలకు, వర్గాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ. ప్రతి ఏడాది అశ్వయుజ మాసం కృష్ణపక్ష త్రయోదశినాడు దీపావళిని జరుపుకుంటారు. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. దీపావళి పండుగకు సంబంధించి మూడు కథలు ప్రచారంలో ఉన్నాయి. నరకాసురుడు అనే రాక్షసుడు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే వాడు. కృష్ణుడు, సత్యభామ నరకాసురుడిని

మిగతా 8లో..

## నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం



**-డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**
**బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన**

**ప్రజాపక్షం/బోనకల్ :** తెలంగాణలో ఏర్పడ ప్రజా ప్రభుత్వంలో విద్యపై రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీ పురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు. యంగ్ ఇండియా స్కూల్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించారు.

మిగతా 2లో..







# నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం



**(మొదటిపేజీ తరువాయి)**
యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని, అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలియ తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వంలో ఇంటి గ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టిన్నట్లు తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని భట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్, ఆర్‌డిఓ నర్సింహారరావు, జిల్లా విద్యాశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్సై రామారావును కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు

### శాలువా కప్పి అభినందించిన ఎస్సై



ప్రజాపక్షం/వైరా: వైరా మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బోళ్ల గంగారావు వైరా ఎస్సై పుప్పాల రామారావును పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు నూతన మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావును శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరంశెట్టి సీతారాములు, శీలం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ గేమ్స్‌లో విజయం సాధించిన చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు



ప్రజాపక్షం/సత్తుపల్లి: స్థానిక ఎస్‌డివిఆర్ జడ్పీహెచ్‌ఎస్ బి గంగారం పాఠశాలలో జరిగిన ఆటల పోటీల్లో తొమ్మిది బహుమతులు సాధించినట్లుగా చైతన్య టెక్నో స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ వై మురళీకృష్ణ తెలిపారు. పాఠశాలలో గేమ్స్, స్పోర్ట్స్ కు ప్రత్యేక పిరియడ్స్‌ను కేటాయించి, అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ ప్రభాకర్, ఎన్ సురేంద్ర ప్రత్యేక తర్ఫీదు ద్వారా ఈ ఘనత సాధించినట్లు మురళీకృష్ణ తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్. సుజాత, ఆర్. రాకేష్, ఎం.రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





















# ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరుఎన్ఎస్పి ఆవరణలో ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం నివాస గృహాలు ఏర్పాటుకు నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనకు కొత్త రూపు ఎన్ఎస్పి ఆవరణలో పది ఎకరాలు స్థలంలో 49 కోట్లతో ప్రతిపాదనలు చేయగా మంత్రి తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయాలతో పాటు రెసిడెన్స్ నిర్మాణానికి కూడా 250 కోట్లు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే దిశగా సంకల్పంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు తుమ్మలకు మ్యాప్ తో వివరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు మంత్రి కీలకమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనలతో అన్ని హంగులతో కొత్త ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం త్వరలో దిద్దుకోనుంది. కల్లూరు సబ్ కలెక్టర్ వేదికగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువుదీరనున్నాయి. అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజలకు సమగ్ర సేవలు సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఉద్దేశంతో ఈ సబ్ కలెక్టరేట్ ను నిర్మించేందుకు ప్రణాళికలను సీఎం రేవంత్ రెడ్డి



ని కలిసి ఆమోదం కోరనున్నట్లు తుమ్మల తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్పి స్థలాలు ఆక్రమణ చెరువులఆక్రమణలపై గ్రామ రాశి భూములపై ప్రత్యేక దృష్టి సారించి రక్షణకు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఏఐసిసి అబ్జర్వర్‌ను కలిసిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఏఐసిసి ఖమ్మం జిల్లా అబ్జర్వర్ మహేంద్రన్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఖమ్మం జిల్లా ఏఐసిసి అబ్జర్వర్ మహేం



ద్రన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహేంద్రన్‌ను శాలువతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పలు అంశాలపై ఏఐసిసి అబ్జర్వర్‌తో మంత్రి తుమ్మల చర్చించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు, నగర అధ్యక్షుల ఎంపికకు సంబంధించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు మద్ది శ్రీనివాసరెడ్డి, చోటా బాబా, మిక్కిలినేని నరేంద్ర, ముదిగొండ సొసైటీ అధ్యక్షులు తుపాకుల యలగొండ స్వామి, కార్పొరేటర్ రాపర్తి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం



**-బిసి బంద్‌ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు**

**-బిసి సంఘాల నాయకులు గుండాల కృష్ణ**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు సాధించే వరకు ఉద్యమం ఆగదని బిఆర్ఎస్, బిసి సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ తెలిపారు. ఖమ్మంలో ఆదివారం జరిగిన బిసి సంఘాల సమావేశంలో గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలుపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బంద్‌లో కాంగ్రెస్, బిజెపిలు పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ షెడ్యూల్‌లో బిల్లును చేర్చడానికి ఉద్యమించాలన్నారు. బిజెపి పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్, బిజెపి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. బంద్ విజయవంతానికి కృషి చేసిన అన్ని పార్టీల నాయకులకు, ప్రజా సంఘాలకు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులకు, వ్యాపార వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం, బొమ్మ రాజేశ్వరరావు, కత్తి నెహ్రూ, మేకల సుగుణారావు, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన మానస నాని

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణ శివార్లలో గల శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే ముద్రించిన కరపత్రాన్ని దేవాలయ ప్రాంగణంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుడు మానస నాని ఆవిష్కరిం



చారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ అక్టోబర్ 30న సత్తుపల్లి శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా టీజీఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మహా పడిపూజ కార్యక్రమం కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి, ఆలయ అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులుచే నిర్వహించబడుతుందని, ఈ మహా పడిపూజ కార్యక్రమంలో దీక్షాదారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. అక్టోబర్ 30వ తేదీ జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి 10వేల మంది దీక్షా దారులు భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు),మహేష్, ఆలయ గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ గురు స్వామి, భీమిశెట్టి శ్రీనివాసరావు, ఉడతనేని మధు, కొత్తూరు కోటేశ్వరరావు, మిరియం సురేష్, మట్టా శివ తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఈ ఏడాది అనావృష్టి వలన పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటను ఆయనతో పాటు మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు కిలారు సురేష్, దొండపాటి సత్యనారాయణ, మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ ఈ ఏడాది అకాల వర్షాల వలన జిల్లా వ్యాప్తంగా పత్తి, పెసర ఇతర పంటలకు తీవ్రంగా నష్టవాటిల్లిందన్నారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతే ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. అతివృష్టి కారణంగా ఎకరానికి రెండు నుండి నాలుగు క్వింటాళ్ళ దిగుబడి మాత్రమే వచ్చే అవకాశం ఉందని రైతులు




ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బూర్గుల అప్పాచారి, బంధం శ్రీనివాసరావు, కూచిపూడి మురళీకృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు పంతు, ఉప్పర శ్రీను, గుగులోతు నరేష్,, కుక్కల కోటేశ్వరరావు, చేపూరి వెంకటేశ్వర్లు, యేసుపోగు బాబు, రైతులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదాలు, పరామర్శలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం సత్తుపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కుటుంబాలను పరామర్శించి, నూతన వధూవరులకు ఆశీర్వాదం అందజేశారు. మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన దారా సాంబశివ రావు, వాసవి దంపతుల కుమారుడు రవి తేజ గౌతమి ల వివాహం ఇటివల జరగ్గా సండ్ర



వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా పట్టణానికి చెందిన బాణోత్ రాములు కృష్ణవేణి దంపతుల కుమారుడు కార్తీక్ సాయి తేజస్విని ల వివాహం ఇటివల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కోనేరు నాని ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, టౌన్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకంరాజు, చాంద్ పాషా, పర్వతనేని వేణు, గుండ్ర రఘు, జొన్నలగడ్డ కృష్ణ, కోట రాజకుమార్ తదితరులున్నారు.

# ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

**ప్రజాపక్షం/వైరా:** ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ప్రముఖ ప్రజా వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళా నిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడో ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్యశిబిరాన్ని 124వ నెల విజయవంతంగా నిర్వహించారు. గత పది సంవత్సరాల క్రితం నుంచి వైద్యశిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందిస్తున్నారు. వైద్యశిబిరంపై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు సంవత్సరాల తరబడి ఉచితంగా వైద్యసేవలు పొందుతున్నారు. వైద్యశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్లు, వాలంటీర్లు కృషి అభినందనీయం. ఆదివారం ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, గుర్రం రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వలన ప్రజలకు ఉచితంగా వైద్యం లభించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నేడు దేశంలో లక్షలాది మంది పేద ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ




వైద్య రంగానికి అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఆధునిక ఆహార అలవాట్లు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆధునిక కార్పొరేట్ కాలంలో మనిషి జీవన ప్రమాణ కాలం తగ్గుతుందని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహన్‌రావు, మోదుగు నాగరాణి, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, మందడపు నాగేశ్వరరావు, పూనాటి సూరయ్య, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన వైరా ఎస్సై

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ ఆంబులెన్స్ సర్వీస్‌ను వైరా ఎస్సై పుప్పాల రామారావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం వైరా మండల ప్రజలకు అత్యవసరం ఆంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24



గంటలు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో జ్వాలా పుల్లారావు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీను, సెక్రటరీ మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, కోశాధికారి వేల్పుల కృష్ణయ్య, కార్యనిర్వహణ అధికారులు ఇండ్ల సురేష్, కాంపల్లి రాజేష్, ఇలారపు సంఘమేశ్వరరావు, చంగల నాగరాజు, యండ్రాతి ఉపేందర్, మిద్దె నరేందర్, కొండా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని కొత్త కొత్తూరు లో ఆదివారం జరిగిన సమావేశం నిర్వహించారు. పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను మండల యువ మోర్చా అధ్యక్షుడు గా నియమించారు. ఈ మేరకు ఆయన నియామకపు పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం లో యువ మోర్చా కీలకంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణందివాకర్, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, కల్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, కృష్ణారావు, దేశబోయిన వేణుబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిని సంతోషంగా జరుపుకోవాలి

**-టపాసులు కాల్చటంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**-108 ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దీపావళి పండుగ ప్రతీ ఇంటా సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ సూచించారు. నేలకొండపల్లి లో ఆదివారం 108 వాహనం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆ జాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్ పెటుకోవాలని అన్నారు. అదే విదంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడుఏ సంఖ్య పెరుగుతుందని అన్నారు. పండుగ ను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## కూరపాటి లక్ష్మమ్మకు పలువురి నివాళి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం** పలు పత్రికల్లో సుదీర్ఘకాలం పని చేసి తిరుమలాయపాలెం ఆర్గానిక్ రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు గ్రామానికి చెందిన కూరపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ లెక్చరర్ కెవిరత్నం, మందడి ఇజ్రాయిల్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ మాతృయోగం కలగడం విచారకరమని వారు తెలిపారు. నివాళులర్పించిన వారిలో చిలకబత్తిని కనకయ్య, మెంటం వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటనారాయణ, అనీల్, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా డయాబెటిక్, బిపి పరీక్షలు



**ప్రజాపక్షం/మణుగూరు:** లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో డయాబెటిక్, బిపి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మొత్తం శెట్టి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి. సురేష్, సెక్రటరీ పి. కృష్ణ, డాక్టర్ దేవదాస్ పాల్గొన్నారు. శిబిరంలో దాదాపు 50 మందికి డయాబెటిక్, బిపి పరీక్షలు నిర్వహించారు.

## పండగ వేళ.. ప్రమాదాలపై ఓ కన్నేయండి..!

**టపాసులు వెలిగిస్తూ గాయాలకు గురికాకండి**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జీవితాల్లో వెలుగులు నింపాల్సిన దీపావళి వేడుకలలో టపాసులు పేలి మీద పడటంతో ఏటా చాలా మంది గాయలపాలవుతున్నారు. పలువురు కు కంటికి తీవ్ర గాయాలైతున్నాయి. దీంతో వారి జీవితాలు చీకట్లో నింపుకుంటున్నారు. ఇలాంటి బాధితులు ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాధితులు ఉన్నారు. ఈ ఏడాది కూడ దీపావళి ప్రతీ ఇంటా సంతోషాలను నింపాలి...అంతే కానీ..విషాదం కాకూడదు...అందుకు తగినజాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### నిర్లక్ష్యం వీడాలి...

కళ్లలో మందుగుండు పడగానే చల్లటి నీటితో కడగాలి. దీని వల్ల రసాయనాల ప్రభావం తగ్గుతుంది. కన్ను ను చేతితో రుద్దితే మరింత గాయమవుతుంది. కొందరు ఇంట్లోని ఐ డ్రాప్స్ వేస్తుంటారు. ఇది మరింత ప్రమాదం. రసాయనాలు చర్య జరిపి ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. పొగ వల్ల కూడ కళ్లు ఎర్రబారుతాయి. నీళ్లు కారుతాయి. దురద పెడతాయి. ఏం కాదని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించటం మేలు. జిల్లాలోని ప్రతీ ఏటా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటు కళ్ల తో పాటు శరీరాలకు తీవ్ర గాయాలైయ్యే అవకాశాలు ఉన్నాయి. వెలుగుల కోసం జీవితాలను చీకట్లోకి మీరంతంట మీరే నెట్టుకోవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లల టపాసులు కాల్చేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. తల్లిదండ్రుల సంరక్షణలోనే దీపావళి చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి.

### ఇవీ జాగ్రత్తలు...

కళ్ల అద్దాలు ఖచ్చితంగా వాడాలి. వీటి వల్ల కళ్లకు 99 శాతం రక్షణ లభిస్తుంది. టపాసులు చేతితో వెలిగించేటప్పుడు కంటికి దగ్గరగా పేలే అవకాశం ఉంటుంది. కాబట్టి దూరంగా పెట్టి వెలిగించాలి.టపాసులు వెలిగించిన చేతులతో కంటిని రుద్దకోకూడదు. ఎప్పటికప్పుడు సబ్బుతో కడుక్కోవాలి.ముఖ్యంగా పిల్లలకు తగిన జాగ్రత్తలు చెప్పాలి. వారిని ఓ కంట కనిపెడుతూ ఉండాలి.కాంటాక్ట్ లెన్స్ పెట్టుకుని పటాసులు వెలిగిస్తారు. వేడికి అవి నల్ల గుడ్డకు అతుక్కుపోతాయి. ఇది చాలా ప్రమాదం. కాబట్టి వాటిని తీసేయటం ఉత్తమం.కొన్ని సార్లు చిచ్చు బుడ్డి, భూచక్రం వంటివి అకస్మాత్తుగా పేలి కంటికి శరీర భాగాలకు తీవ్ర గాయాలవుతుంటాయి. రాకెట్ వంటివి నేరుగా మీదికి వచ్చే అవకాశం ఉంటుంది. జాగ్రత్తలు పాటిస్తూ టపాసులు వెలిగించాలి.

### ప్రమాదం జరిగితే వెంటనే వైద్యులను కలవాలి...

టపాసులు పేలి కళ్లలో ఇరుక్కుపోతే వెంటనే బయటకు గుంజకుండా వైద్యుడిని సంప్రదించాలి. లేకుంటే కంటి గుడ్డులోని ఇతర పొరలు దెబ్బతింటాయి. చిన్న గాయాలైనా తర్వగా ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుంది. వైద్యుని ఎంత త్వరగా సంప్రదిస్తే అంత చూపును కాపాడుకోవచ్చు. జిల్లాలోని వైరా, ఖమ్మం, మధిర, కొత్తగూడెం, నేలకొండపల్లి, సత్తుపల్లి తదితర కేంద్రాలతో గతంలో అనేక ప్రమాదాలు జరిగినవి. వాటిని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటిస్తే పండగ సంతోషం.


### సంతోషంగా జరుపుకోవాలి...



దీపావళి పండుగ అంటేనే టపాసులు. కానీ పండగ వేళ జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అందుకే ప్రతీ పండుగ సంతోషంగా జరుపుకోవాలంటే తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అప్రమతంగా ఉండాలి.

**-వల్లాల రాధాకృష్ణ, కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్.**

### విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలు పాటించాలి...



విక్రయ కేంద్రాల వద్ద తగిన చర్యలు తీసుకోవాలి. అనుమతీ తీసుకున్న మేరకు మాత్రమే కేంద్రాల వద్ద టపాసులు ఉండాలి. సంబంధిత అధికారులు పర్యవేక్షణ ఉండాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.

**-పసుమర్తి శ్రీనివాస్, నేలకొండపల్లి.**

### ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి...



దీపావళి సందర్భంగా ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. బాంబులు కాల్చే సమయంలో కళ్లజోడు, చెప్పులు, మాస్కులు ధరించాలి. పండగ విషాదం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**-పి.శివకుమార్,**
**108 జిల్లా మేనేజర్, ఖమ్మం.**

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-ఇరవై ఏళ్లకు కలుసుకున్న అపూర్వ బంధం**





**ప్రజాపక్షం/కూసుమంచి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 నుండి 2005వ సంవత్సరంలో 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వారితో పాటు చదువుకొని మృతి చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేకున్నారు. వివిధ రంగాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థులు ఒక చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంఆ గడిపారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులు తాజా పరిస్థితులను, కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. అనంతరం విద్యార్థులను క్లాస్ రూమ్‌లో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, ఆశ, సత్తార్ బేగం, రవి, సురేందర్‌రెడ్డి, నరసింహారావు, స్కూల్ అటెండర్ రమేష్, విద్యార్థులు బానోతు కృష్ణ, దామల రాజు, అర్వపల్లి నరేష్, నాగేశ్వరరావు, పడిశాల వినయ్, దామల్ల నరేష్, సతీష్, స్వామి, పిడియాల రామ్, లక్ష్మణ్ స్వరూప, సునీత, రజిని, రేణుకా, స్రవంతి, ధనలక్ష్మి, ఉమ, భవాని, అనూష, శారద, కీర్తి, ప్రత్యూష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు**



**ప్రజాపక్షం/ఏన్కూరు :** సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో జయప్రదం చేయాలని సిబిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఏన్కూర్ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక గోరంట్ల సత్యం ఇంటివద్ద జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరుగుతుందని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలతో పాటు అంతర్జాతీయంగా 30 దేశాల కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పాల్గొంటున్నారని దానికి మండలం నుండి భారీ ఎత్తుగా కదాలలని పిలుపు నిచ్చారు. దేశంలో ఏ పార్టీకి లేని ఘనమైనా చరిత్ర సీపీఐ కి మాత్రమే ఉందని, దాని వారసులుగా ప్రజల పక్షాన ప్రజా పోరాటాలను నిర్వహించాలన్నారు. దేశంలో అధికారంలో మత తత్వ శక్తులు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా వాడుకుంటూ పెద ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ను మూసివేస్తు లక్షలాది మంది ఉద్యోగులను తీసివేస్తున్నారాన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలగా ప్రజల మధ్య ప్రజల కోసం ప్రజలతో సంఘటిత పోరాటాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వైరా నియోజక వర్గ కార్యదర్శి ఎర్రా బాబు, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, మండల కార్యవర్గ సభ్యులు మడినేని వెంకన్న, పొన్నం రాంబాబు, తాళ్లూరి రమణ, మళ్ళెంపాటి కోటేశ్వర రావు, ఎల్లయ్య, మంకెన కృష్ణ, రమేశ్, బసవయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి






**ప్రజాపక్షం/ములకలపల్లి:** గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు చిక్కుల శ్రీను జెండా ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. ఈ మహాసభలో అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు ఎన్నికల ముందు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాగ్దానాలు అన్ని విస్మరించి పంచాయితీ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికులు పస్తులు ఉండాలానని పంచాయితీ కార్మికులకు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరిని పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ 26వేలు, ఇఎస్ఐ, ఫిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 24వ తేదీన గార్ల మండలంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, దమ్మపేట మండల కన్వీనర్ రఘు, చిక్కుల శ్రీను, యాదగిరి వెంకటప్పయ్య, గంటా శ్రీనివాసరావు, పొడియం వినోద్, సోడెం కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులపై దాడి చేసిన వారిని వదలం

**కేసు నమోదు చేయకుంటే ఎస్సీ, ఎస్టీ కమీషన్ ను కలుస్తాం**
**తరువాత పరిణామాలకు పోలీసులదే బాధ్యత**
**బాజాపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బీసీ బంద్ సందర్భంగా భాజపా నాయకులపై సత్తుపల్లిలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా పోలీసులు మనసు మార్చుకొని కౌంటర్ కేసులు లేకుండా దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలి ఉంటుందని హెచ్చరించారు భాజపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు. ఆదివారం వేంసూర్ రోడ్ లో గల భాజపా కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూదాడి జరిగింది భాజపా నాయకులపై అని, దెబ్బలు తగిలింది భాజపా నాయకులకు అని కానీ ఇప్పటివరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, బీసీ సంఘాల పిలుపు మేరకు ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని, దీంతో తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యకర్తలపై దాడికి దిగారని బీజేపీ నేతలు ఆరోపించారు. రెండు సంవత్సరాల పాలనలోనే కాంగ్రెస్ పార్టీ వైఫల్యం బహిర్గతమైందని, ప్రజలలో వ్యతిరేకత పెరిగిపోతోందని పలువురు వ్యాఖ్యానించారు. "బీసీల హక్కుల కోసం ప్రశాంతంగా బంద్ నిర్వహించిన బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ కావాలని దాడి చేయించిందని" ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేయకపోతే, సత్తుపల్లిని అష్టదిగ్బంధనం చేస్తామన్నారు. సిద్ధాంత పరంగా కొట్లాడాలే కానీ భౌతికంగా కాదని ఆయన కాంగ్రెస్ నాయకులకు చురకలంటించారు. మా పార్టీ సిద్ధాంతాల ప్రకారం మేము ఉంటామని, మేము పార్టీ కోసం పనిచేసే వారం కానీ మనసుల కోసం పనిచేసే వాళ్ళం కాదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా గతంలో ఇలానే చేసిందని నేడు నామరూపాలు లేకుండా పోయిందన్నారు. జిల్లా మంత్రి పర్యటన అనంతరం దాడి జరగడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులనే సాక్షులుగా పెట్టుకొని దాడి చేయడం దేనికి సంకేతమన్నారు. బిజెపి కార్యకర్తలు నాయకుల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని, దాడికి, ప్రతి దాడి తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాజాపా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, నున్నా రవికుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సాలి శివ, పాలకొల్లు శ్రీను, భానోత్ విజయ్, ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ మిశ్రా, బొర్రా నర్సింహరావు, సురేందర్ రెడ్డి,మందా శివ, పర్సా రాంబాబు, నాని, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కోర్డినేటర్‌గా మహమ్మద్ ఖాన్ నియామకం



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లో జరగబోయే ఉప ఎన్నికకు వెంగళరావు నగర్ 99వ డివిజన్‌కు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ ఛైర్మన్ మహమ్మద్ ఖాన్‌ను నియమించారు. ఏఐసీసీ మైనార్టీ సెల్ ఛైర్మన్, ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఆదేశానుసారం కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ నేషనల్ కోర్డినేటర్ తెలంగాణ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ నియమించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీనీ ఏడు డివిజన్స్‌గా విభజించి ఇందులో భాగంగా ఒక డివిజన్ 99వ వెంగల్‌రావు నగర్ నాయకులతో ప్రచారం చేసే విధంగా ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్న డివిజన్స్‌కు, అక్కడి స్థానిక ముస్లిం నాయకుల కోర్డినేటర్, అబ్జర్వర్‌గా ప్రచారం బాధ్యత అప్పగించడం జరిగిందనీ, నాపై నమ్మకంలో జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార బాధ్యత కోర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించినందుకు ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఇంచార్జ్ షేకిల్, నవాజ్, టిపిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నాటరాజన్, టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్, డిసిసి ప్రెసిడెంట్ పొదెం వీరయ్య పేరు నిలుచే విధంగా ప్రచారం చేసి, బాధ్యత అప్పగించిన 99 డివిజన్ వెంగళరావు నగర్‌లో మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని మహమ్మద్ ఖాన్ తెలిపారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని పంట రైతు చేతుకు వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించారు. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సిసిఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సిసిఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ 7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. రబీ రైతు భరోసా విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, పోతర్ల నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజ్జెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలు కిటకిట



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని చేపల మార్కెట్ వద్ద దీపావళి సందర్భంగా టపాసులు దుకాణాలు వద్ద ప్రజలు కొనుగోలుతో కిటకిట లాడుతున్నాయి. జాతర వలె ప్రజలు తమ తమ వాహనాలపై వచ్చి కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు . ఈ సందర్భంగా దుకాణ యజమానులు ఇదే అదునుగా వారికి ఇష్టమైన ధరను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్లు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. ధరలు ఫ్లెక్సీ పై లేకపోగా వారు చెప్పింది రేట్ గా ఇదే ఇదే అదునుగా వినియోగదారులకు జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. దీనిపై పర్యవేక్షణ చేసేవారు లేరని పలువురు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన చిన్న చిన్న వ్యాపారస్తులు వెళ్లి కొనుగోలు చేసుకుని గ్రామాలలో చిన్నచిన్న దుకాణాలలో అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు దుకాణాలువద్ద ఎగబడుతూ కిటకిట లాడుతున్నాయి.

# ఎసిబి ఆధ్వర్యంలో చెక్ పోస్టుల వద్ద ఆకస్మిక దాడులు



## లెక్కల్లో తేలని రూ. 6600 స్వాధీనం

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని ఆంధ్ర సరిహద్దున గల తెలంగాణలోని పెనుబల్లి మండల పరిధి లోని ముత్తగూడెం వద్ద నిర్వహణలో ఉన్న రవాణా శాఖ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి 9 గంటల వరకు ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం వాహనాల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయని అనేక ఫిర్యాదులు రావడంతో దాడులు నిర్వహించిన్నట్లు సమాచారం. ఈ అకస్మిక తనిఖీలు లెక్కల్లో తేలని రూ. 6600 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లోని రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్ పోస్ట్ లను తొలగిస్తున్నట్టు సుమారు ఐదు ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఆన్లైన్ ద్వారానే వాహనాలకు సంబంధించిన నగదు లావాదేవీలను నిర్వహించేందుకు అవినీతికి తావు లేకుండా ఆన్లైన్ చెల్లింపులు జరిపేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కానీ ప్రభుత్వ ప్రకటన అమలు కాకుండా రవాణా శాఖ ఆధ్వర్యంలో సరిహద్దుల్లోని చెక్ పోస్ట్ నిర్వహణ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ప్రకటన వెలువడిన తర్వాత చెక్ పోస్ట్ నిర్వహణ కొనసాగుతుంది. అనేకమంది పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కానీ చెక్ పోస్ట్ అధికారులు మాత్రం ఆన్లైన్లో నగదు చెల్లింపుల కార్యక్రమం కొనసాగేందుకు సమయం పడుతుందని లారీ యజమానులు అనేక సందర్భంలో చెక్ పోస్ట్ అధికారులను ప్రశ్నించగా ఆ విధంగా సమాధానాలు చెబుతున్నారని వాహనదారులు తెలుపుతున్నారు. ఒక్కసారిగా ఏసీబీ అధికారులు రవాణా శాఖ చెక్ పోస్ట్ పై అకస్మికదాడులు నిర్వహించడం మండలంలో కలకలం రేపింది. ఏసీబీ అధికారులు నిర్వహించిన ఈ దాడుల్లో కార్యాలయంలోని అన్ని రికార్డులను కంప్యూటర్లలోని డేటాను నిశితంగా పరిశీలించి, పలు రికార్డులను డేటాను స్వాధీనం పరుచుకున్నట్టు సమాచారం. ఈ విషయంపై ఏసీబీ అధికారులను రవాణా శాఖ అధికారులను పాత్రికేయులు వివరణ కోరగా సమాధానం చెప్పేందుకు నిరాకరించారు.

# అక్రమ పద్ధతిలో పట్టా మంజూరు చేశారు..



## -సమస్య పరిష్కరించాలని ఆర్టిఐ కమిషనర్‌కు రైతు వినతి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తన సమస్యను పరిష్కరించాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని, సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన అధికారులు స్పందించడం లేదని సమాచార హక్కు చట్ట కమిషనర్ పివి శ్రీనివాసరావుకు ఓ రైతు ఆదివారం ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన వంగల కొండలు అనే తనకు ముష్టికుంట్ల రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 279లో 85 సెంట్ల వ్యవసాయ భూమి వారసత్వంగా లభించిందన్నారు. గత కొంత కాలం క్రితం తమ కుటుంబ సభ్యులు మండల రెవెన్యూ కార్యాలయంలోని కొంత మంది అధికారులతో ఆర్థిక ఒప్పంద చేసుకుని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించడమే కాకుండా నిరాక్షరాస్యులైన వారి నకిలీ సంతకాలు కూడా సృష్టించి తన భూమిని కాజేశారని తెలిపారు. తన భూమికి సంబంధించి మంజూరైన పాస్ పుస్తకానికి సంబంధించిన వివరాలను భూ భారతిలో అన్వేషించగా ఆ ఖాతా నెంబర్ పై ఎటువంటి పాసుపుస్తకం మంజూరైనట్లుగా చూపించ లేదన్నారు. ఈ విషయాన్ని గమనించిన తాను మండల రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన స్పందించకపోవడంతో ఆగస్టు 21న తన భూమి వేరే వారి పేరు మీద పట్టా మంజూరు చేయడానికి సంబంధించిన ఆధారాలను ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన నేటి వరకు మండల అధికారులు సమాచారం ఇవ్వలేదన్నారు. తనకు న్యాయం చేయాలని సమాచార హక్కు చట్ట కమిషనర్‌ను రైతు కోరారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



## ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ

**ప్రజాపక్షం/కొణిజర్ల :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాద్ వేదిక జరగనున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. మండల పరిదిలోని తనికెళ్లలో ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మహిళలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఐద్వా మహాసభలకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఐద్వా ఆలిండియా ఫ్యాట్రన్ బృందాకారత్ తోపాటు అధ్యక్ష, కార్యదర్శులు టీచర్, మరియం దావలే, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధా సుందరరామన్ హాజరవుతున్నారని తెలిపారు. నాలుగురోజులపాటు జరిగే ఐద్వా మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలను చర్చించి రూపొందించబోయే భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనున్నదని పేర్కొన్నారు. శ్రేయేభిలాషులు పెద్దలు ప్రజలందరు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా డివిజన్ నాయకురాలు తాతా పద్మ, తాళ్లపల్లి విజయ, పెదమళ్ల పద్మినీతిలకం, ఎస్‌కె సైదాబి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాతండలో మెగా హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని ధర్మా తండా గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అన్ని రకాల ఆరోగ్య చికిత్సలు బీపీ, షుగర్, గుండె సమస్య చికిత్సలు, ఈఎన్‌టి, స్త్రీ పసుతి సంబంధించిన టెస్టులని చేయించారు. ప్రముఖ వైద్య నిపుణులు ఇందు భార్గవి(స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు), నవీన్ కుమార్ ఎండి(జనరల్ మెడిసిన్), రమేష్ ఎమ్మెస్(జనరల్ సర్జన్), హరీష్ నాథ్ ఎంఎస్(ఈఎన్‌టి), ఇతర వైద్య బృందం ప్రజలకు మెగా హెల్త్ క్యాంపులో వారికి సంబంధించిన అన్ని రకాల టెస్టులు నిర్వహించి, వారికి కావలసిన మందులను ఉచితంగా అందించి, అవసరమైన వారిని తదుపరి చికిత్స కోసం సిఫార్సు చేశారు. ఈకార్యక్రమానికి శ్రీచరిత హాస్పిటల్ మేనేజ్మెంట్ కాశీం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు అందరు పాల్గొని విజయవంతం చేశారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన హాస్పిటల్ మేనేజ్మెంట్ కాశీంని గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను చైతన్య పరచడంలో ముందుండాలని గ్రామ పెద్దలు కోరారు.



# త్వరలో ఆర్టీఐ విధానం ఆన్‌లైన్‌లోకి..



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఆర్టీఐ విధానం త్వరలో ఆన్‌లైన్ లోకి వస్తుందని సమాచార హక్కుచట్టం కమీషనర్ పివిశ్రీనివాస్ అన్నారు. తెలంగాణ మాదిగహక్కుల దండోరా సమాచారహక్కుచట్టం పరిరక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ పివిశ్రీనివాస్‌ను సిసిఆర్‌మెంబర్ షరీఫ్ కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆర్టీఐలో మార్పులు చేయాలని ప్రజలకు ఆన్‌లైన్ లో ధరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలని దీంతో మండల జిల్లాస్థాయి లోని ధరఖాస్తుల సమాచారం సులభతరం అవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగా గ్రామ, మండలస్థాయిల్లో ఆర్టీఐ సిటిజన్ బోర్డులను పెట్టడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పై స్పందించిన కమీషనర్ చర్చలు జరుగుతున్నాయని అందుబాటులోకి ఆన్‌లైన్ విధానం తెస్తామని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్ ఆర్టీఐ బోర్డులను పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారే పర్యటన



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాల్టీలో నిర్మాణంలో ఉన్న హైలెవల్ ఎలక్ట్రిసిటి టవర్ వర్క్ పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపాల్టీ పరిధిలోని టివి9 రిపోర్టర్ రవికిరణ్ తండ్రి రిటైర్డ్ టీచర్ లేజర్ అనారోగ్యం కారణంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే జారే పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలతో అశ్వారావుపేట మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన క్రాకర్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని,, ప్రభుత్వం నిర్ధేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల నాయకులు జూపల్లి ప్రమోదు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసరాలు పంపిణీ




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరాలను భూపాలపల్లి డిపిఆర్‌ఓ శ్రీనివాసరావు, మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న చేతుల మీదుగా కల్లూరు లోనిపేదలకు నిత్యవసరాలు ఆదివారంపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేదలకు నిత్యవసరాలతో పాటు దుస్తులు, పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థికమైన సహాయాలు చేస్తుండటం పట్ల ప్రజలు వారి సంస్థను యాజమాన్యాన్ని ప్రతినిధులను అభినందిస్తున్నారు.

# వందేళ్ల ఉత్సవాన్ని అట్టహాసంగా జరుపుకుందాం

- కమ్యూనిజం అజరామరం
- మరో వందేళ్లయినా ఇదే స్ఫూర్తి
- ముగింపు ఉత్సవాలకు తరలిరానున్న 40 దేశాల ప్రతినిధులు
- ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలి
- ప్రజల కోసం పనిచేసేది సిపిఐనే..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని












**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ శతాబ్ధి ఉత్సవాల ముగింపు వేడుకను అట్టహాసంగా జరుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కే సారయ్య అధ్యక్షతన పాల్వంచ పట్టణంలో జిల్లా కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ శతవసంత ఉత్సవాలకు 40 దేశాల ప్రతినిధులు తరలిరానున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, ఖమ్మం గుమ్మం ఎరుపెక్కేలా ప్రతీ కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలు, ఉద్యమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ వందేళ్ల చరిత్ర, త్యాగాలను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని అంటున్న వారి నోళ్లు మూతబడేలా ఉత్సాహపూరిత వాతావరణంలోఈ వేడుక ఉండబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు, పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, ఇదే స్ఫూర్తి రాబోయే రోజుల్లో ముందుకు సాగితే రాజ్యాధికారం చేపట్టడం పెద్ద కష్టం కాదన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజలను విడదీస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. ప్రశ్నించే వారిని జైళ్లకు పంపిస్తూ ఓ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో రానున్న మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుపార్టీ లేకుండా చేస్తామని బిజేపి ప్రభుత్వం నరహత్యలకు పాల్పడుతుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా మావోయిస్టు అగ్రనేతలతో పాటు పలువురు ఆయుధాలను అప్పగించి జనజీవన స్రవింతిలో కలుస్నుత్నారని, అయినప్పటికీ ఉద్యమ స్వరూపాన్ని మార్చి ప్రజ శ్రేయస్సు కోసం పనిచేస్తామని అగ్రనేతలు చేప్పడం విశేషం అన్నారు. కమ్యూనిస్టు పార్టీలంతా ఏకమై ప్రజా కంతక పాలకుల చేతుల నుండి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు పనిచేయాలని అవసరం ఆసన్నమైందన్నారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమని దిశగా ముందుకు సాగాలని, యువత పెద్దఎత్తున రాజకీయాల్లోకి వచ్చి నూతన శకానికి నాంధి పలకాలని, ప్రశ్నించే యువరత్నం రాజీయాల్లోకి వస్తేనే సమసమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించి శతవసంత ఉత్సవాల జయప్రథం కోసం లక్ష్యాలను సభ్యులకు నిర్ధేషించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవవిశేషాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, వై ఉదయ్ భాస్కర్, ఎస్డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రావుపల్లి రవికుమార్, చంద్రా నరేంద్ర కుమార్, జి వీరస్వామి, కమటం వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, భూక్యా ధస్రు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహూల్,ఎస్కే ఫహీమ్, మండల పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల టెండర్లకు గడువు పెంపు

- 23 వరకు దరఖాస్తుల స్వీకరణ
- కొత్తగూడెం క్లబ్‌లో 27న డ్రా
- రింగ్ మాస్టర్లకు నిరాశ



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మద్యం షాపుల టెండర్ల గడువును పొడిగించారు. ఈనెల 23వ తేది వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అభ్యర్ధుల కోరిక మేరకు అవకాశం కల్పించారు. చివరి రోజైన 18వ తేది బిసి రిజర్వేషన్ బంద్ కావడంతో బ్యాంకులు తెరుచుకోలేదని, సకాలంలో నగదు అందుబాటులోనికి రాలేదని, మరో కొద్దిరోజుల పాటు అవకాశం ఇవ్వాలనే అభ్యర్ధన మేరకు తేదిని పొడిగించారు. ఇదిలా ఉండగా ఈనెల 27వ తేదిన కొత్తగూడెం క్లబ్‌లో డ్రా తీసి షాపులను అప్పగించనున్నారు. శనివారం వరకు 3799 దరఖాస్తులు అందగా 113కోట్ల 97 లక్షల ఆదాయం సమకూరింది. మంగళవారం నుండి 23వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించేందుకు గడువు పెంచడంతో మరో 100కి పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది రూ. లక్షలు మాత్రమే ఉండగా మొత్తం 5057 దరఖాస్తులకు గానూ 101కోటి 14 లక్షల ఆదాయం సమకూరింది. రూ.3 లక్షలు పెంచినప్పటికీ గత కంటే ఇప్పటికే రూ.12కోట్ల 80 లక్షల ఆదాయం సమకూరింది.

### రింగ్ మాస్టర్లకు నిరాశ...

మద్యం టెండర్ల విషయంలో ప్రభుత్వం రూ.3 లక్షల ఫీజు పెట్టడంతో కాకలు తీరిన మద్యం డాన్‌లే వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత బలపర్చుకోవచ్చని ఆశించి రింగ్ తిప్పినప్పటికీ వారి ఆశ నిరాశకు దారితీసింది. ఉమ్మడి జిల్లాలో ఉన్న వ్యాపారులంతా కొత్తవారిని రాకుండా కట్టడి చేసి, రెండు జిల్లాలో కలిపి 4వేల దరఖాస్తులు మించకుండా ప్రయత్నాలు చేసారనే వాదన బలంగా ఉంది. అయినప్పటికీ వారి అంచనాలను చిత్తుచేస్తూ దరఖాస్తులు వెల్లువలా రావడంతో అవాక్కవుతున్నారు. చాలా మంది అశావాహులు జట్లుగా ఏర్పడి డబ్బులు సమకూర్చుని దరఖాస్తులు సమర్పించడం గనార్హం. ఈనెల 23వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంచిన విషయం తెలిసిందే.

## మెగా వైద్య శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/భద్రాచలం :** లయన్స్ క్లబ్, వికాస తరంగిని ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కొత్తకాలనీలో నిర్వహించిన మెగ వైద్యశిబిరాన్ని ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదులతో ఇబ్బంది పడుతున్న కొత్తకాలనీ, అశోక్‌నగర్ కాలనీ ప్రజలు ఈ వైద్య శిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు పలు ఆరోగ్య సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకెళ్లి ఉచిత మందులతో పాటు సలహాలు తీసుకున్నారు. వైద్య శిబిరంలో డా.రాజశేఖర్. డా.అక్కినేని లోకేష్, డా.శ్రీక్రాంతి, డా.తేజస్వినితోపాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల రాజశేఖర్, సిద్దారెడ్డి, విసాస తరంగిణి అధ్యక్షులు వెంకటాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు సేవలు అందించారు.

## గ్రంథాలయ ఎగ్జిబిషన్ స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రంథాలయంలో జరిగిన ప్రతీ కార్యక్రమాన్ని ఉద్యోగాలు సాధించిన అభ్యర్ధుల ఫొటోలను ఎగ్జిబీషన్ రూపంలో గ్రంధాలయ ఆవరణలో ప్రదర్శించడం స్ఫూర్తి దాయకమని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. గ్రంధపాలకురాలు గుమ్మడి మణిమృధుల ఆధ్వర్యంలో పలు పత్రికల్లో ప్రచురితమైన పేపర్ కటింగ్‌లను, అభ్యర్ధుల విజయాలపై వచ్చిన వార్తలను సేకరించి ఒకే వేదిక వద్దకు తీసుకురావడం అభినందనీయం అన్నారు. అదే విధంగా అదే విధంగా స్పూర్తిని నింపే సమాచారాలు గోడలపై ప్రదర్శించడం ద్వారా గ్రంధాలయానికి వచ్చే వారు వాటిని చూసి ఆదర్శంగాతీసుకునే అవకాశం ఉందని చెప్పారు.

## కర్నూల్ సీడ్స్ బిజిలి పత్తి సాగుతో అధిక దిగుబడి




**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ నాణ్యత లోను మన్నికలోనూ కర్నూలు సీడ్స్ పత్తి విత్తనాలు ఎల్లవేళలా ముందుంటుందని కంపెనీ టిఎస్ఎమ్ పి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని పాత దంతెన గ్రామానికి చెందిన కొత్త రాజేష్ పత్తి చేనులో క్షేత్ర సాయి రైతు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కంపెనీ యజమాన్యం సూచన మేరకు రైతు సాగుచేసిన విధానం బాగుందని కొనియాడారు. రైతు తనకున్న మూడు ఎకరాలలో బిజిలి పత్తి సాగు చేయగా ఒక్కొక్క చెట్టుకు సుమారు 110 నుండి 120 కాయలు చెట్టునిండా పూత దగ్గరగా కాయలు ఉండటం వలన రైతులకు అధిక దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రదర్శన క్షేత్రాన్ని చుట్టుపక్కన ఉన్న 30 గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక

# దీపావళి






**(మొదటిపేజీ తరువాయి)**


సంహరిస్తారు. నరకాసుర సంహారం తర్వాత ప్రజలు పెద్ద ఎత్తున సంబురాలు చేసుకోవడంతో పాటు దివిటిలతో నరకాసురున్ని దహనం చేశారని అందుకు ప్రతీకగా దీపావళిని జరుపుకుంటారని ప్రతీతి. తండ్రి దశరథ మహారాజు కోరిక మేరకు 14 ఏళ్ల పాటు అరణ్య వాసానికి వెళ్లాడు. అక్కడ సీతను రావణుడు అపహరించటం లంకపై యుద్ధం చేసి రావణుడిని హతమార్చి సీతను తీసుకుని అయోధ్యకు చేరుకుంటాడు. శ్రీరాముడు అయోధ్యకు చేరుకున్న సందర్భంగా ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ జరుపుకున్నారని అదే అనవాయితీగా వస్తుందని పురాణ గాథలు చెబుతున్నాయి. అశ్వయుజ కృష్ణపక్ష త్రయోదశి రోజు లక్ష్మి దేవి భూమిపై తిరుగాడుతుందని ఈరోజున పూజలు చేస్తే లక్ష్మి దేవి కరుణించి సిరిసంపదలు ఇస్తుందని ప్రజల నమ్మకం. అందుకే ప్రజలు లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు.

**దీపావళి సంబురం...**

మిగిలిన పండుగలన్నింటికంటే దీపావళికి సంబురం, సందడి ఎక్కువ. ముఖ్యంగా బాణసంచా కాల్చటం దీపావళికి ప్రత్యేక ఆకర్షణ. గతంలో గ్రామీణ ప్రాంతాలలో పండుగ వారం రోజుల ముందు నుంచి దివిటిలు తిప్పటం ఆచారంగా వస్తుంది. ఇప్పుడు దివిటిలు కనుమరుగైపోతున్నాయి. రోలు, రోకటి చప్పుళ్లు వినిపించడం లేదు. గంధకం, పోటాషియం కలిపి వినియోగించే వారు. యువతులు దీపావళికి వారం ముందు నుంచే ఉమ్మిత్త కాయలతో చేసిన ప్రమీదలలో ప్రత్యేకంగా దీపాలను వెలిగించి గ్రామాల్లో ఇంటింటికి తిరిగే వారు. ఇప్పుడు ఈ సాంప్రదాయం కనుమరుగైంది. బాణసంచా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ధరలు లక్ష్మి బాంబుల్లా పేలిపోతున్నాయి. వేల రూపాయలు ఖర్చు చేస్తే తప్ప ఇంటి ముందు కాసేపు సందడి కనిపించటం లేదు. అధికారులకు, దళారులకు ఇచ్చే మామూళ్ల కారణంగా ధరలు పెంచి బాణసంచా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మాముళ్ల మత్తులో ఎవరు ఎలా విక్రయించినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మొత్తంగా సామాన్యులు కాకర పువ్వొత్తి ప్యాకెట్స్ కూడా కొనలేని పరిస్థితి ఏర్పడింది.

## వారు విప్లవ ద్రోహులు

**-మావోయిస్టుల లేఖ**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆయుధాలతో లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోను,దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, సభ్యురాలు దీప మొత్తం 61 మంది అక్టోబర్ 14న లొంగిపోయారని వీరంతా విప్లవ ద్రోహులని మావోయిస్టు పార్టీ తెలిపింది. పార్టీలో పనిచేస్తూ విప్లవ ప్రతిఘాత శక్తిగా వ్యవహరిస్తున్నారని లేఖలో ఆరోపించారు. పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట మావోయిస్టు పార్టీ లేఖను విడుదల చేసింది. 2011నుంచి విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటుందని అప్పటి నుంచి మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనులో బలహీనతలు బయటపడుతూ వచ్చాయని 2020 డిసెంబర్‌లో జరిగిన దండకారుణ్య సమావేశంలో స్వీయలోపాలతో కూడిన ఒక నివేదికను ప్రవేశ పెట్టారన్నారు. దానిని కేంద్ర కమిటీ దానిని తోసిపుచ్చిందన్నారు.కగార్ దాడిలో పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణించిన తర్వాత సోనులో నిర్మాణ బలహీనతలు, శత్రువు ముందు మోకారిల్లేలా చేశాయన్నారు. నిజాయితీ కలిగిన విప్లవకారులు విప్లవోద్యమం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు చరిత్రను, వర్తమానాన్ని, భవిష్యత్తును విశ్లేషిస్తారని కానీ సోను అలా చేయలేదని ఆయన విడుదల చేసిన ప్రకటన పార్టీ పంథాకు వ్యతిరేకంగా ఉందని లేఖలో తెలిపారు. బూర్జువా పార్టీకి, విప్లవ పార్టీకి మధ్య ఉన్న వైరుధ్యాన్ని సోను గుర్తించ లేదన్నారు. సోను లొంగిపోవడం పార్టీకి నష్టమేనని కానీ ఈ పరిస్థితి సుదీర్ఘ కాలం ఉండబోదన్నారు. ఎవరైనా ప్రాణభీతి ఉన్నవారు లొంగిపోవచ్చు కానీ పార్టీకి , ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నాం. ఇది విప్లవ ద్రోహమే అవుతుందని ఇటువంటి శక్తులకు శిక్ష తప్పదని లేఖలో హెచ్చరించారు. విప్లవోద్యమ పురోగమనం కోసం ఆత్మవిశ్వాసంతో, ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని లేఖలో పేర్కొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం కోరారు. ఖమ్మం త్రీటౌన్ ఏరియా సిపిఐ సమావేశం ఆదివారం భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సలాం మాట్లాడుతూ ఉత్సవాల ముగింపు సందర్భంగా లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుందన్నారు. ముగింపు సభ సందర్భంగా సిపిఐ శత వసంత చరిత్రను ఖమ్మం నగరంలో ఇంటింటికి చేరవేసేందుకు విస్తృత కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. పార్టీ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని సలాం తెలిపారు. ముఖ్యంగా స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం వాటి పరిష్కారానికి ఆందోళనలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, త్రీటౌన్ కార్యదర్శి నూనె శశిధర్, సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు సత్యనారాయణ, జెట్టి కృష్ణ, రాంశెట్టి శ్రీనివాసరావు, చిర్రా వెంకన్న, సురేష్, చారి, శ్రీను, పిచ్చయ్య, రమేష్, ముజ్‌మిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-నా రాజకీయ జీవితం వైరా నుంచే ప్రారంభం**
**-పేదలకు ఇళ్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**
**-ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క**





**ప్రజాపక్షం/వైరా:** వైరా నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తానని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణతో పాటు సుమారు 500 మంది పైగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో భట్టివిక్రమార్క సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి వారికి కండువా కప్పారు. అనంతరం భట్టివిక్రమార్క మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, నా చదువు రాజకీయం వైరా నుంచే ప్రారంభమైందని, 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 10 సంవత్సరాల పాలనలో ఎంతోమంది వైరాలో కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలోకి వెళ్లారని, కాని నాతో రాజకీయం ప్రారంభించిన నా మిత్రులు హస్తకళ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావుతో పాటు కొంతమంది మిత్రులు కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కష్టాన్ని నష్టాన్ని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. వైరా నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేయడంతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలో మంజూరు చేశామని, వైరా ప్రాజెక్ట్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌లోకి సాగునీరు అందించడం జరిగిందని, రెబ్బవరం నుండి గన్నవరం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.20కోట్లు మంజూరు చేశామని, వైరా నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి ఇంటికి రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లని ఆయన గుర్తు చేశారు. వైరా రిజర్వాయర్ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ మారిన వారు పెద్ద ఎత్తున పార్టీలోకి వస్తున్నారని అలాంటి వారిని అందరిని కలుపుకొని పోవాలని కొలుపుకొని పోతామని ఆయన అన్నారు. రాష్ట్రంలో 96లక్షలు కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని, రూ.9వేల కోట్లు రైతులు ఖాతాలో వేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చి నియామక పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని, ప్రతి నెల ఒకటో తారీఖు కల్లా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన బిల్లులను సైతం క్లియర్ చేశామని, ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలకు పైన ఉన్న భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేశామని, త్వరలోనే వైరాలో భూమి పూజ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హస్తకళ కార్పొరేట్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, వైరా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్, బాలాజి నాయక్, గంగదేవుల లోకేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, దాసరి దానియేలు, వుండ్రు శ్యామ్‌బాబు, పొదిల హరినాథ్, ఫణితి శ్రీనివాసరావు, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, నంబూరి కనకదుర్గ, గ్రంధి ప్రవీణ్, నంబూరు ఓంకార్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.